నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం 27, డిసెంబర్ 2023
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

## నున్నాని పరామర్శించిన తుమ్మల తనయుడు



2 లో..

# పేదవారికి సంక్షేమ పథకాలు అందించడానికి
# ప్రభుత్వం కృతనిశ్చయంతో సిద్ధంగా వుంది

### -ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమం

సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రులు పొంగులేటి, తుమ్మల







2 లో..

**ఖమ్మం, (సూర్య బ్యూరో)** ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమ అమలుకు చర్యలు చేపట్టిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాల అధికారులతో మంత్రులు ప్రజా పాలన సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.

## సరిత క్లినిక్ 52 వ డివిజన్ లో పలు సమస్యలు

### వెంటనే స్పందించిన తుమ్మల యుగంధర్



2 లో..

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**
డిసెంబర్ 26 ఖమ్మం నగరం 52వ డివిజన్ సరిత క్లినిక్ గుట్ట మీద ప్రజలు సమస్యల గురించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆర్.పిఐ రిపబ్లిక్ పార్టీ తెలంగాణ స్టేట్ సెక్రటరీ కొప్పుల రామారావు ఆధ్వర్యంలో తుమ్మల యుగంధర్ ను ఆహ్వానించడం జరిగింది

## చదువుతోనే బంగారు భవిష్యత్

ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి



2 లో..

## సమస్యలపై మంత్రి తుమ్మలకు మాజీ ఎమ్మెల్యే వినతి



2 లో..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 26) మండలం పోలంపల్లి సమీపంలోని కోటిలింగాల సమస్యలపై మంగళవారం ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావుకు వినతిపత్రంఇచ్చారు.

# సబ్బండ వర్గాలలకు దిక్సూచి సిపిఐ జెండా

- తిరోగమణ శక్తుల నుండి దేశాన్ని కాపాడుకునేందుకు ప్రతినబూనుదాం
- చరిత్రగతిని మార్చే శక్తి ఎర్రజెండాకే ఉంది
- సింగరేణి ఎన్నికల్లో ఏఐటియుసి గెలిస్తేనే సంస్థకు, కార్మికులకు మనుగడ
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా
- శేషగిరిభవన్లో ఘనంగా సిపిఐ 99వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



2 లో..

**కొత్తగూడెం,సూర్య (మేజర్న్యూస్) -** సబ్బండ వర్గాలకు సిపిఐ జెండా దిక్సూచి అని, సుధీర్గపోరాట చరిత్రలో ప్రజలకు, కార్మికులకు, కర్షలకులకు ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడే తత్వాన్ని నేర్పింది కమ్యూనిస్టు పార్టీ జెండానేనని సిపిఐ భద్రాది కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా పునరుద్ఘాటించారు. మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో భారత కమ్యూనిస్టు పార్టీ 99వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# పేదవారికి సంక్షేమ పథకాలు అందించడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో సిద్దంగా వుంది



ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 28 నుండి, జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమం చేపట్టనున్నట్లు అన్నారు. పేద ప్రజల ఆశలు నెరవేర్చే దిశగా, ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందజేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. పథకాలు అమలుజేసే బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. పేద వారినుండి వచ్చే ప్రతి దరఖాస్తుకు సానుకూలంగా స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలని, పరిధికి మించితే మంత్రుల దృష్టికి తేవాలని అన్నారు. గత పదేండ్లలో రాష్ట్రంలో పేదవారికి ఇల్లు, రేషన్, ఆరోగ్యశ్రీ, ఉద్యోగాలు ఇవ్వలేక పోయామన్నారు. ప్రజా పాలనలో గ్రామ సభలు చేపట్టి, సమస్యలు ఒక్కొక్కటి పరిష్కరించాలన్నారు. మహిళలకు ఫ్రీ బస్ ప్రయాణం ఎంతో మంది మహిళలకు పనులకు వెళ్లడానికి, స్వంత అవసరాలకు ఎంతో ఉపయోగంగా ఉందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంచి అమలు చేస్తున్నాం అన్నారు. 100 రోజులలోపే హామీలన్ని అమలు చేస్తామన్నారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలో పేదలు, గిరిజనులు ఎక్కువగా ఉంటారని, బాధ్యతగా, సంయమనంతో, టీమ్ గా విధులు నిర్వర్తించాలని, అధికారులు 18 గంటలు కష్టపడాలని మంత్రి తెలిపారు.

కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, 6 గ్యారంటీలు, సంక్షేమ పథకాలు అమలుచేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్యమని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగు లేనప్పటికీ ఇచ్చిన హామీలు అమలు చేస్తామన్నారు. ప్రజా పాలన పై అధికారులు స్పష్టత రావాలని, కార్యక్రమం బాగుగా జరిగిందనే కీర్తి పొందాలని అన్నారు. గ్రామ, మండల స్థాయిలో మంచిగా పనిచేస్తే ప్రజలకు మంచి జరుగుతుందని, ప్రభుత్వానికి అధికారులు రెండు కళ్ళని, ప్రభుత్వం పాలసీలు చేస్తే, అమలు బాధ్యత అధికారులదని అన్నారు. పథకాలు అర్హులకు అందినప్పుడే అధికారులకు తమ విధుల పట్ల సంతృప్తి కలుగుతుందని మంత్రి తెలిపారు.

కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు చేరువగా పాలన అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమానికి స్వీకారం చుట్టిందని, డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మునిసిపాలిటీ లోని ప్రతీ వార్డులలో సభ నిర్వహించి, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. గ్రామ సభల షెడ్యూల్ ముందస్తుగా తెలియజేయాలని, ప్రణాళికాబద్ధంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి 100 మందికి ఒక కౌంటర్, నీడ కొరకు షామియానా, త్రాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బందికి ప్రజా పాలన సభ నిర్వహణకు సంబంధించి ప్రతి అంశంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అధికారులు సమిష్టిగా కృషి చేస్తేనే మంచి ఫలితం ఉంటుందని, అధికారులు బాధ్యతగా తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ, ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు ఉదయం 8 గంటల నుండి మ. 12 గంటల వరకు, మ. 12 గంటల నుండి సా. 6 గంటల వరకు రెండు షిఫ్టుల్లో ప్రజా పాలన సభలు నిర్వహిస్తామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 22 మండలాల్లో 481 గ్రామ పంచాయతీలు, 4 మునిసిపాలిటీల్లో 114 వార్డులు ఉన్నట్లు తెలిపారు. జనాభాకు అనుగుణంగా టీములు ఏర్పాటు చేసి, కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేస్తామన్నారు.

కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ డా. వినీత్ మాట్లాడుతూ, ప్రజా పాలన సభలకు బందోబస్తు చేపట్టనున్నట్లు, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. సభలలో క్యూ ల నిర్వహణలో వయోవృద్దులు, దివ్యా%శీ%గులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 21 మండలాల్లో 589 గ్రామ పంచాయతీలు, 4 మునిసిపాలిటీల్లో 125 వార్డులు ఉన్నట్లు తెలిపారు. 59 బృదాలు ఏర్పాటు చేసి, రోజుకు రెండు షిఫ్టుల్లో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, వార్డుల్లోని అన్ని కుటుంబాలని కవర్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఖమ్మం జెడ్పి చైర్మన్ లింగాల కమలరాజ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, భద్రాచలం ఐటిడిఎ పిఓ ప్రతీక్ జైన్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్లు డా. రాంబాబు, మధుసూదన్ రాజు, ఉమ్మడి జిల్లా వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, తహాశీల్దార్లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

## నున్నాని పరామర్శించిన తుమ్మల తనయుడు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్... పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు సత్తుపల్లి మాజీ ఆత్మ చైర్మన్ నున్నా రామకృష్ణ మాతృ మూర్తి నున్నా లక్ష్మీదేవి ఇటీవల వయోభారంతో స్వర్గస్తులైనారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ నున్నా లక్ష్మీదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు, లంకపల్లి ఉపసర్పంచ్ మామిళ్ళ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై మంత్రి తుమ్మలకు మాజీ ఎమ్మెల్యే వినతి

ఖమ్మం జిల్లా సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా కార్యాలయంనకు మంత్రి తుమ్మల వచ్చిన సందర్భంగా ఆయనను మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కలిసి కోటిలింగాల బుగ్గవాగుపై బ్రిడ్జి లేక పోవటంతో ఆప్రాంత రైతులతో పాటు కోటిలింగాల ఆలయానికి వెళ్లే భక్తులు ఇబ్బందులు పడుతున్నారని వినతిలో తెలిపారు. కోటిలింగాల వరకు రోడ్డు నిర్మాణం చేయాలని విన్నవించారు. ఈ విషయాలపై మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించినట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రజాపంథా ఖమ్మం డివిజన్ నాయకులు గుగులోత్ తేజానాయక్, నాయకులు ఎన్వీ రాకేష్, తాటి పాపారావు, రావుల నాగేశ్వరరావు, పులకాని సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సరిత క్లినిక్ 52 వ డివిజన్ లో పలు సమస్యలు

విషయం సమస్యల గురించి వివరించారు తుమ్మల యుగంధర్ స్పందించి అన్నీ దగ్గరుండి మీగుట్టకి చేసే బాధ్యత నాది అని తుమ్మల యుగంధర్ హామీ ఇచ్చారు వాటర్ లైను ఇంటింటికి వాటర్ లైన్ వేపిస్తానని చెప్పారు కరెంటు స్తంభాలు స్ట్రీట్ లైట్లు, రోడ్డుసమస్య కాలువలు మాల సంఘానికి ఒక ఫంక్షన్ కావాలి మాల కులానికి స్మశాన వాటిక కాంగ్రెస్ అధికార పరంగా స్థలం మాకు ఏర్పాటు చెయ్యగలరని తుమ్మల యుగేందర్ సమస్యల విన్న తరువాత మెయిన్ సమస్య ఏంటి అని అడిగారు నీటి సమస్య కరెంటు స్తంభాలు స్ట్రీట్ లైట్లు మాకు ఇబ్బంది అవుతుంది అంటే సోలార్ లైట్ తుమ్మల యుగేందర్ గుట్టమీద లైట్లు ఫిట్ చేయించారు ఈ కార్యక్రమంలో సరిత క్లినిక్ గుట్ట మీద ప్రజలు తుమ్మల యుగంధర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు

## సబ్బండ వర్గాలలకు దిక్సూచి సిపిఐ జెండా



పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం 99వ వ్యవస్థాపక దినోత్సవ కేకటు కట్ చేసిన అనంతరం జరిగిన సదస్సులో సాబీర్ మాట్లాడారు. మనిషిని మనిషి దోపిడి చేయని సమసమాజ నిర్మాణంకోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటివరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుదూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందని అన్నారు. కార్మిక, కర్షక, ప్రజల కోసం, ప్రజా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసే సత్తా కమ్యూనిస్టుల పొంతమని అన్నారు. దేశ స్వాతంత్ర్య సముపార్జన కోసం, పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర ఉద్యమాలతో ప్రజా చైతన్యాన్ని రగిలించిన పార్టీ సిపిఐ ఎన్నో త్యాగాలు చేస్తూ బ్రిటీష్ కాలం నుండి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండేందుకు ఏర్పడిందని స్పష్టం చేశారు. చరిత్రగతిని మార్చే శక్తి కేవలం ఎర్రజెండాకే ఉందని, నాటి అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాల ఉదృతిని పెంచుతామని స్పష్టం చేశారు. ప్రస్తుత పాలకులు మతోన్మాదాన్ని పెంచిపోషిస్తున్నాయని, దేశసంపదను కొల్లగొడుతూ కార్పోరేట్లకు కట్టబెడుతూ దేశాన్ని తిరోగమనంపైపు నెట్టివస్తున్నారని, ఈ పరిస్థితిలో ఈ శక్తుల నుండి దేశాన్ని కాపాడుకునే భాధ్యతను కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు స్వీకరించాలని పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థకు జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసిని గెలిపించాలని, ఏఐటియుసితోనే సింగరేణి సంస్థకు, కార్మిక వర్గానికి మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటియుసి జిల్లా నాయకులు బందెల నర్సయ్య, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, వంగా వెంకట్, భూక్య శ్రీనివాస్, ఎ.కె.ఫహీమ్, కె. రత్నకుమారి, రమణమూర్తి, కిష్టోఫర్, సుధాకర్రెడ్డి, నూనావత్ గోవిందు, గుత్తుల శ్రీనివాస్, యు.హరీష్, ఖయ్యూమ్, జహీర్, భూపేష్, ఎం.సత్యనారాయణ, ధనలక్ష్మి, మిర్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## కిస్మస్ వేడుకల్లో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి (కారేపల్లి డిసెంబర్ 26) లో సోమవారం రాత్రి జరిగిన కిస్మస్ వేడుకలలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్నాయక్ పాల్గన్నారు. కారేపల్లి మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ) ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే కిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. మేదరి ఎలిజబెత్ కుటుంబం పేదలకు తెచ్చిన దుస్తులను ఎమ్మెల్యే చేతుల మీదిగా అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ కిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, దయ లకు సూచికన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలు, కులాలకు సమప్రాధాన్యత ఉంటుందన్నారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ కార్యకర్తలను ఎమ్మెల్యే పరామర్శించారు. ఈకార్యక్రమంలో సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై పుష్పాల రామారావు, సొసైటీ డ్కెరక్టర్ బానోత్ హీరాలాల్, సంత ఆలయ చ్కెర్మన్ అడ్డగోడ ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు గుగులోత్ భీముడు, దారావత్ వినోద్, సురేందర్మనియార్, పొలగాని శ్రీనివాస్, కడియాల సుధాకర్, తోటకూరి రాంబాబు, తాజుద్దీన్, కేసగాని రామారావు, యాకూబ్పాషా తదితరులు పాల్గొన్నారు. సీఎస్ఐ చర్చిలో దుస్తుల పంపిణి తొడితలగూడెం సీఎస్ఐ చర్చిలో సోమవారం రాత్రి జరిగిన వేడుకలలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, స్థానిక సర్పంచ్ బానోత్ కుమార్లు పాల్గన్నారు. ఈసందర్భంగా చర్చి పెద్దలు ప్రజాప్రతినిధులను సన్మానించారు.



## సి.పి.ఆర్ చేద్దాం...ప్రాణాలు కాపాడుదాం

**–హార్ట్ ఎటాక్ పై వినూత్న రీతిలో అవగాహన కల్పిస్తున్న ప్రభుత్వ ఉపాద్యాయుడు**

**– ప్రచార టీషర్ట్ ను ఆవిష్కరించిన ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి**



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ సి.పి.ఆర్ చేద్దాం ,ప్రాణాలు కాపాడుదాం అంటూ ప్రజలకు వినూత్న రీతిలో అవగాహన కల్పిస్తున్నాడు ప్రభుత్వ ఉపాద్యాయుడు కంభంపాటి వెంకటేష్.గుండెపోటుకు ప్రధమ చికిత్సగా ఆపర సంజీవనిలా పనిచేసే సి.పి.ఆర్ పై గతంలో సోషల్ మీడియా వేదికగా ప్రచారం నిర్వహించన ఆయన .తాజాగా టీ షర్ట్ పై సి.పి.ఆర్ గురించి ముద్రించి, కరపత్రాలతో అవాగహన కల్పిస్తున్నాడు.మంగళవారం ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రచార టీ షర్ట్ శాసన సభ్యురాలు డా. మట్టా రాగమయి ఆవిష్కరించారు.అనంతరం ఎం.ఎల్.ఏ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో గుండెపోటు సమస్య తీవ్ర కలకలం రేపుతోందని,ప్రతి రోజు దేశంలో ఏదో ఒకచోట గుండెపోటుతో యువకులు,చిన్నారులు సైతం మృత్యువాత పడుతున్న ఘటనలు చూస్తూ ఉన్నామని,లింగబేధం లేకుండా ప్రతి ఒక్కరు కార్డియాక్ అరెస్ట్ భారిన పడి ఆకస్మాత్తుగా క్షణాల్లో కుప్ప కూలి ప్రాణాలు వదులుతున్నారని,ఇటువంటి సమయంలో ప్రజలకు సి.పి.ఆర్ పై అవగాహన కల్పిస్తున్న వెంకటేష్ ను తాను ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు.ఈ కార్యక్రమం నిర్వహణ చాలా అవసరమైందని ఇలాంటి అవగాహన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా రాగమయి వెంకటేష్ కు అభినందనలు తెలిపి కార్యక్రమ నిర్వాహణకు తగు సూచనలు ,ప్రోత్సాహం అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చక్రపాణి,ఉపాధ్యాయులు నరసింహారావు,కంకటి వెంకటేశ్వరావు,కుమారి,భాగ్యాలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## చదువుతోనే బంగారు భవిష్యత్

సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస చదువుతోనే బంగారు భవిష్యత్ ఉంటుదని,చదువుతోనే ముళ్ళబాటలు పూలబాటలవుతాయన్నారు ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి.మంగళవారం పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సత్తుపల్లి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ సరస్వతి అమ్మ వారి విగ్రహన్ని ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి ముఖ్య అతిదిగా హజరై ఆవిష్కరణ చేశారు. వాసవి క్లభ్ బాధ్యులను ఘనంగా సన్మానించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రేమతో చదువుకోవాలని,ద్వేషాన్ని,పేదరికాన్ని జయించాలంటే చదువే చక్కని మార్గమన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తోట సుజలరాణి ,కౌన్సిలర్లు పద్మజ్యోతి,దూదిపాళ్ళ రాంబాబు,నాగుల్ మీరా,గ్రాండ్ మౌలాలి,కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నర్సింహరావు,నరుకుళ్ళ అప్పారావు, సామ్యూల్ ,ఆర్యవైశ్య నాయకులు పొలిశెట్టి శివకుమార్,దోసపాటి ప్రసాద్, మొరిశెట్టి సాంబ ,వందనపు సత్యనారాయణ, వాసవి క్లబ్ కమిటీ,కాంగ్రెస్ శ్రేణులు,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లు వెంకట్రావును పరామర్శించిన

## – మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సతీమణి మల్లు నందిని

**వైరాసూర్యమేజర్ న్యూస్:**



వైరాలో ఖమ్మం పార్లమెంట్ నాయకురాలు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ ఛైర్మన్ మల్లు నందినివిక్రమార్క వైరా మున్సిపాలిటీ పరిధి 02 వ వార్డులో నివసిస్తున్న ఉప ముఖ్యమంత్రిమల్లు భట్టి విక్రమార్క అన్న మల్లు వేకటేశ్వరరావు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు వారిని పరామర్శించడానికి వచ్చిన ఖమ్మం పాం ్లమెంట్ నాయకురాలు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ ఛైర్మన్ మల్లు నందినివిక్రమార్క వారితో పాటు వైరా మండలం కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా నియోజకవర్గ పిసిసి సభ్యులు కొణిజర్ల మండలం కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణ రావు, మధిర మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, పాలేటి నరసింహారావు, యడ్లపల్లి వీరయ్య చౌదరి, బోళ్ళ గంగారావు, వైరా మండలం కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు, స్నానాలలక్ష్మీపురం ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ, పల్లపు కొండలు, మున్న యాదవ్, నిప్పు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

---

# రైతుబంధు వెంటనే విడుదల చేయాలి - సిపిఎం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రకటించిన రైతు బంధును వెంటనే విడుదల చేయాలని అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు, ఇండ్లు ఇండ్ల స్థలాలు సన్న కారు రైతులకు రుణమాఫీ చేయాలని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా సభ్యులు సిపిఎం కమిటీ సభ్యులు చలమాల విట్టాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ విఎం బంజర గ్రామ శాఖ సమావేశం తాండ్ర రాజేశ్వరరావు అధ్యక్షతన సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చలమాల మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని, ఆయన కోరారు. పేదలైన ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ లకు ఇండ్లు ఇళ్ల స్థలాలతో పాటు వాళ్ల పేరుతో ఐదు లక్షల రూపాయలు, రేషన్ కార్డు లేని వారందరికీ తెల్ల రేషన్ కార్డు వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, పార్టీ మండల నాయకులు నల్లమల్ల అరుణ్ ప్రతాప్, చలమాల నరసింహారావు, మేకల బాజీ, సి వెంకటేశ్వరరావు, కండే సత్యం, మిట్టపల్లి నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీమంత్రి శీలం సిద్ధారెడ్డి 12వ వర్ధంతి







**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :-**

మండల పరిధిలోని బని గండ్లపాడు గ్రామానికి చెందిన ఖమ్మ ం జిల్లా తొలి మాజీ మంత్రి శీలం సిద్ధారెడ్డి 12వ వర్ధంతి ని బనిగండ్లపాడు, తక్కెళ్ళపాడు గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్య ంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ మాజీ ఛైర్మన్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, సర్పంచ్ లు జంగా పుల్లారెడ్డి, కూరపాటి సుందరమ్మ,పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి, ఎంపీటీసీ కూరపాటి యశోద, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాస్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్ వేమిరెడ్డి వెంకటరెడ్డి, శీలం సిద్ధారెడ్డి విగ్రహానికి పూలమాలలో వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోనా సత్యనారాయణ గుప్తా, లక్ష్మణ్, ఎస్ కే జాన్ బాషా,వేమిరెడ్డి రామిరెడ్డి, తల్లప రెడ్డి నాగిరెడ్డి, స్వతంత్ర సమరయోధురాలు శెట్టిపల్లి సరోజిని, శీలం ఉమామహేశ్వరి, నాగిరెడ్డి, కూరపాటి ప్రవీణ్ కుమార్, రామకృష్ణారెడ్డి, పెద్దమళ్ళ రాంబాబు, దండముడి రవికుమార్,మిద్దె వెంకటేశ్వర్లు, వేణు,భాష,మిద్దె శీను, ప్రసాదు,రామిరెడ్డి,ఎదురు కృష్ణారెడ్డి,శీలం సత్యనారాయణ రెడ్డి,శీలం భీష్మారెడ్డి,సాంబ,ముక్కర లక్ష్మారెడ్డి, హుస్సేన్, వేమిరెడ్డి రవీందర్ రెడ్డి, చిన్న స్వామి, స్వతంత్ర సమరయోధులు, సిద్ధారెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కోయచలక గ్రామం ఎండపల్లి సత్యం, చెరుకూరి పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో

## – కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**





డిసెంబర్ 26 రఘునాథపాలెం మండలం కోయచలక గ్రామంలో ఎండ పల్లి సత్యం, చెరుకూరి పూర్ణ చంద్రరావు, ఎంపీటీసీ బలుసు పాటి సుజాత ఆధ్వర్యంలో ఎస్ సి కాలనీ నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి వార్డ్ మెంబర్ బలుసుపాటి శ్రీనివాసరావు ద్వారా 12 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదంశెట్టి హనుమంతరావు, అమరం అప్పారావు, చెరుకూరి సీతారాములు, బలుసుపాటి నాగేశ్వరరావు, చెరుకూరి ముత్తయ్య, మాదంశెట్టి సీతారాములు, బలుసుపాటి శేషయ్య, మేడి అయోధ్య తదితరులు పాల్గొన్నారు

# డిసిసిబి డైరెక్టర్ వేముల శ్రీనివాస్ అంత్యక్రియలకు హాజరైన మాజీ మంత్రి పువ్వాడ..



**సూర్య మేజర్ న్యూస్....**

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ముదిగొండ మండలం చిరుమర్రి గ్రామం నందు వేముల శ్రీనివాస్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్ధించారు. శ్రీనివాస్ ఎల్లప్పుడూ పార్టీ కోసం పనిచేసేవాడని అతని మరణం పార్టీకి తీరనిలోటని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, డైరెక్టర్లు రామబ్రహ్మం, వేణు, ఖమ్మం బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, కార్పొరేటర్ వలరాజు , ముదిగొండ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జడ్పీటీసీ దుర్గ ప్రసాద్ పార్టీ మండల ప్రెసిడెంట్ పోట్ల ప్రసాద్, హరికృష్ణ తదితరులు ఉన్నారు.

# ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రతి పంచాయతీలో గ్రామసభలు

## -ప్రజాపాలనను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి, -ఎంపీడీవో కే జమలారెడ్డి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ప్రభుత్వం ప్రజల వద్దకు పాలనలో భాగంగా ఏర్పాటు చేయనున్న ప్రజాపాలన ను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఎంపీడీఓ కె. జమలారెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని తన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు మండలం లోని అన్ని పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు గాను మండలం లో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తహశీల్దార్ అనురాధబాయి, ఎంపీడీఓ జమలారెడ్డి, సి. హెచ్. శివ లను వేర్వేర్ గా మూడు టీమ్ల కు గా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతీ రోజు రెండు పంచాయతీ లు చొప్పున ప్రతీ టీమ్ గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అందుకు తగ్గట్టుగా గైడ్లెన్స్ అందినట్లు పేర్కొన్నారు. మేజర్ పంచాయతీ లలో దరఖాస్తులు స్వీకరణ కోసం అవసరమైతే ఎక్కువ గా కౌంటర్ ను ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఉన్నట్లు తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ప్రజా పాలన గ్రామసభలను వినియోగించుకోవాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం టీం లీడర్లు గ్రామ సభలు నిర్వహణ ఉంటుందని పేర్కొన్నారు. గ్రామ సభల గురించి విస్తృతంగా ప్రచారం చేయనున్నట్టు తెలిపారు.

# చెరుకుతో బయో ఫెస్టిసైడ్స్ తయారీ

## -త్వరలోనే విధి విధానాలను ప్రకటించనున్న వ్యవసాయ శాఖ, -తుమ్మల యుగంధర్ స్పష్టీకరణ



ఖమ్మం (సూర్య బ్యూరో)

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని రాజేశ్వరపురం మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీనీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా అధిక విస్తీం ణంలో సాగు చేస్తున్న పంటల్లో చెరుకు సాగు ప్రముఖమైనదనీ, మన రాష్ట్రంలో సుమారుచెఱకు పంటను 50 వేల హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చేస్తూ, 37 లక్షల టన్నుల చెఱకును రైతులు ఉత్పత్తి చేస్తున్నారని అన్నారు.గత ప్రభుత్వం లోపభూయిష్ట మైన విధానాల వలన చెరుకు రైతులకు బారీ నష్టం వాటిల్లిందని,సరైన దిగుబడి లేకపోవడం, ట్రాన్స్పోర్ట్ చార్జీలు పెరగడం,పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధరలు లేకపోవటంతో చెరుకు రైతులు భారీగా నష్టపో యారని,ఇపుడు రాష్ట్రంలో వున్నది రైతుల ప్రభుత్వమని,ఏ ఒక్క రైతు కూడా నష్టపోయే పరిస్థితి ఉండదని అన్నారు.రాబోయే కాలంలో చెరుకు పంట ద్వారా పంచదార,బెల్లం ఉత్పత్తితో పాటుగా బయో ఫెస్టిసైడ్స్ తయారీ విధానంపై చర్చలు జరుగుతున్నాయని,త్వరలోనే దానిపై విధానాలను వ్యవసాయ శాఖ ప్రకటిస్తుందని తెలిపారు....

# ఘనంగా శ్రీ దత్తాత్రేయ జయంతి వేడుకలు

వైరాసూర్యమేజర్ న్యూస్:ఃు-



వైరా సాయిబాబా మందిరంలో అయ్యప్ప హరి హర క్షేత్రంలో శాంతినగర్ లో ఉన్న వేద పాఠశాల నందు శ్రీ దత్తాత్రేయ వేడుకలు ఘనంగా జరిగాయి వేద పాఠ శాల నందు రుద్రాభిషేకం గురు వందనం చేశారు . సాయి బాబా మందిరంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు దత్తాత్రే యునికి మహిళా భక్తులు పాలాభిషేకం నిర్వహించారు. మార్గశిర పౌర్ణమి సూర్యోదయంకంటే ముందే నిద్ర లేచి స్నానం చేసి స్వచ్ఛమైన బట్టలు ధరించి దీక్షను ప్రారంభించారు ప్రతిష్టించి ఉన్న దత్తాత్రేయని విగ్రహని కి తిలకంతో పూజలు మొదలుపెట్టారు స్వామివారికి పసుపు పువ్వులు పసుపు వస్తువులు సమర్పించారు శ్రీ దత్తాత్రేయ జయంతిని మార్గశిర శుక్ల పౌర్ణమి నాడు జరుపుకుంటారు. వేద పాఠశాల అర్చకులు విశిష్టతను బాబా మందిర్ ప్రధాన అర్చకులు ప్రసాద్ శర్మ వివరంగా దత్తాత్రేయ జయంతి గురించి భక్తులకు వివరించారు త్రిమూర్తులు బ్రహ్మ విష్ణు మరియు మహేశ్వరుల స్వరూపులు దత్త అనే పదానికి సమర్పించిన అని అర్థం ఉంది త్రిమూర్తులు అతి మహర్షి మరియు అనసూయ దంపతులకు పుత్రుడి రూపంలో తమను తామర సమర్పించుకున్నారని కనుక అతడికి దత్త అని పేరు వచ్చిందని ఆత్రి కుమారుడు కాబట్టి తన పేరు ఆత్రేయఅయిందని తెలిపారు పురాణాల ప్రకారం బ్రహ్మ విష్ణు మహేశ్వరులు అయినా త్రిమూర్తులు స్వరూపమే దత్తాత్రేయ స్వామి వారి దత్త రూపం అసాధారణమైందని తెలిపారు దత్తాత్రేయుని పూజించడం వలన సకల దోషాలను తొలగిపోయి కోరికలు నెరవేరుతాయి అని తెలిపారు సంతానం కోసం ఎదురు చూసే వారికి దత్తాత్రేయుని ఆరాధించడం వల్ల శుభప్రదంగా ఉంటుందని అన్నారు దత్తాత్రేయుని పూజించిన వారికి జీవితంలో సుఖసంతోషాలు లభిస్తాయని సకల సమస్య నుంచి ఉపశమనం లభిస్తుందని తెలిపారు శిరిడి సాయిబాబా మందిరంలో మహిళలు విశేష పూజలు నిర్వహించి దత్తాత్రేయుని దర్శించుకుని పాలాభిషేకంతో పూజలు నిర్వహించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు మందిర్ కమిటీ వారి ఆధ్వర్యంలో మహిళల కోసం పూలు పండ్లు పాలు ఏర్పాట్లు చేసి వారు పూజలు నిర్వహించుకోనే విధంగా అన్ని ఏర్పాట్లు చేశారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు అందించారు. భక్తులు ఆలయ కమిటీ చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు ట్రెజరర్ లగడపాటి బోసు తలపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి మాదినేని దుర్గాప్రసాద్ మిద్దె సుబ్బారావు చిట్యాల పుల్లయ్య భక్తుల ఏర్పాట్లచేశారు మహిళా భక్తులు మాదినేని సునీత మాదినేని నాగరాణి మిట్టపల్లి రాజ్యలక్ష్మి కన్నెదారు హనుమాయమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# యాక్సిస్ బ్యాంక్ అధికారుల చేతివాటం

## - రూ.1.50లక్షలు హాంఫట్
## - డిప్యూటి మేనేజర్,అసిస్టెంట్ మేనేజర్ ,ఆయన సతీమణి, సిబ్బంది చెన్నారావులపై పోలీసులకు ఫిర్యాదు
## - సూర్య కథనంతో కదిలిన డొంక




సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

పట్టణ పరిధిలోని యాక్సిస్ బ్యాంక్ అధికారులు చేతివాటం ప్రదర్శించి కస్టమర్లను నమ్మకంగా నమ్మించి రూ.1.50లక్షలకు నమ్మకంతో దెబ్బ కొట్టారు.రెండు నెలల క్రితం ఘటన జరిగినా లోపాయికారి ఒప్పందా లతో తూ,తూ మంత్రంగా ఖాతాదారులను మభ్యపెడుతూ వచ్చారు.ఈ నేపధ్యంలో సూర్య పత్రిక కథనాన్ని ప్రచురించగా విషయం భహిర్గతమైంది.సూర్య పత్రికలో కథనం రావటంతో కంగారు పడిన బ్యాంక్ అధికారులు దిద్దుబాటు చర్యలకు పూనుకున్నారు.బ్యాంకులో డిపాజిట్లు చెక్కులు బదలాయింపు, ఓడి,జనరల్ అకౌంట్లో జమ కావలసిన, డబ్బులు,ఇన్స్టెంట్ చెక్కుల, ద్వారా నగదు స్వాహా చేసినట్టు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఉన్నతాదికారుల సూచనలతో బ్యాంక్ మేనేజర్ సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో బ్యాంకు సిబ్బందైన డిప్యూటీ మేనేజర్ ప్రశాంత్, అసిస్టెంట్ మేనేజర్ సైదుల్ రెడ్డి, ఆయన భార్య స్వప్న, మరో ఉద్యోగి చెన్నారావులపై ఫిర్యాదు చేశారు. సుమారు రూ. కోటి 50 లక్షల మేర కస్టమర్ల నగదులు వాడుకున్నారని ఫిర్యాదులో పేర్కొనగా సంబంధిత సిబ్బంది పై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు సత్తుపల్లి పట్టణ సీఐ మోహన్ బాబు మంగళవారం తెలిపారు.ఇదే విషయంపై బ్యాంక్ మేనేజర్ వివరణ కోరేందుకు సూర్య ప్రతినిది సంప్రదించగా పొంతనలేని సమాదానాలు చెప్పారు.తనకు ఏమి తెలియదని,అంతా పై అధికారులు చూసుకుంటారని దాటవేసే ప్రయత్నం చేశారు.

**మిగిలిన బ్యాంక్ లపై కూడా అనుమానం వ్యక్తం చేస్తున్న ఖాథాదారులు**

యాక్సిస్ బ్యాంక్ సంఘటనతో ఉలిక్కి పడిన ఖాతాదారులు పట్టణంలోని మిగిలిన బ్యాంకులపై కూడా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.తమ ఖాతాలు పలానా బ్యాంక్ లో ఉన్నాయని తాము భద్రమేనా అంటూ ఫోన్ చేసి మరి అడుగుతున్నారు. చూడాలి మరి మిగిలిన వాటి పరస్థితి. ఆడిటర్లు తనిఖీలలో ఎందుకు ఇంత పెద్ద స్కాం లు బయటపడటం లేదని.

# వృద్ధులు చలికాలంలో జాగ్రత్తగా ఉండాలి

## -డాక్టర్ కాపా మురళీకృష్ణ






వైరాసూర్యమేజర్ న్యూస్:ఃు

చలికాలంలో వేధించే అతి చలినుండి గర్భిణీ స్త్రీలు వృద్ధులు పిల్లలు పెద్దలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంచి ప్రోటీన్ ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని డాక్టర్ కాపా మురళి కృష్ణ సూచించారు. వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్ రావ్ అధ్యక్షతన జిల్లా జీఎస్టీ కోఆర్డినేటర్ దశరథ్ జల్లా వారి సహకారంతో 30వృద్ధులకు రగ్గులు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ చలికాలంలో వేధించే శ్వాసకోశ సమస్యలనుంచి వృద్ధులు శరీరం రక్షించుకోవాలంటే వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవడం కోసం విటమిన్ సి ఎక్కువగా ఉండే పండ్లను తినాలని చలికాలంలో పండ్లని ఎక్కువ తీసుకోవాలని బత్తాయి కమల నారింజ దానిమ్మ పండ్లను తరచూ తీసుకోవాలని సూచించారు అదేవిధంగా వృద్ధులు ఈ కాలంలో ప్రోటీన్ ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని రోగ నిరోధక శక్తి పెంచుకోవాలని సూచించారు పెద్దలు గర్భిణీ స్త్రీలులో రోగనిరోధక శక్తి తక్కువ ఉంటుంది కాబట్టి మరల కోవిడ్ పొంచి ఉన్న కాలంలో తగిన జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు వృద్ధులు గర్భిణీ స్త్రీలు కోవిడ్ కాలం ఎంత జాగ్రత్తగా ఉన్నారో అలాగే పోషకారాన్ని తీసుకోవాలని తెలిపారు ఈ కాలంలో గోరువెచ్చనీళ్ళు తాగి తో మంచిదని ఉడికించిన ఆహారం తీసుకోవాలని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు అనంతరం జీఎస్టీ జిల్లా కోఆర్డినేటర్ దశరథ్ జల్ల మాట్లాడుతూ వైరా లయన్స్ క్లబ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ జిల్లాలో సేవా కార్యక్రమాల్లో మంచి సేవలు అందిస్తున్నారని వీరి సేవలు ఇంటర్నేషనల్ లో మంచి గుర్తింపు లభిస్తోందనిఅన్నారు జిల్లా పర్యటనలో భాగంగా ఈరోజు వైరాలో వృద్ధులకు పెద్దలకు చలిని తట్టుకునేందుకు రగ్గులు పంపిణీ చేశామని తెలిపారు. అలాగే జిల్లాలో రూరల్ క్లబ్బులైన కల్లూరు వి ఎం బంజర అశ్వరావుపేట క్లబ్బుల్లో కూడా వృద్ధులకు రగ్గులు అందిస్తామని ఆయన తెలిపారు. రీజియన్ మహిళా కోఆర్డినేటర్ మాది నేని సునీత మాట్లాడు తూ చలికాలంలో వృద్ధులకు రగ్గులు అందించడం మంచి సేవా కార్యక్రమం అన్నారుఈ కార్యక్రమంలో రీజియన్ త్రీ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ రావు రీజియన్ సెవెన్ చైర్మన్ పుట్ట వెంకన్న సెక్రటరీ అబ్బురి రమేష్ కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు మిట్టపల్లి సత్యంబాబు కట్ల సురేష్ చెరుకూరు శ్రీనివాసరావు ఉడత శ్రీనివాసరావు చింతోజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుడి గుడి నిర్మాణానికి రూ.50వేలు విరాళం



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్

మండలంలోని తెల్దార్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న శ్రీకృష్ణుడి గుడి నిర్మాణానికి “నన్నే సాహెబ్” చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.50 వేల విరాళాలన్ని .మంగళవారం ఇచ్చారు. ఈ నగదును ట్రస్టు నిర్వాహకులు షేక్ ఖలీల్-ఖాదర్లు వరంగల్ క్రాస్ రోడ్ లోని తమ స్వగృహంలో యాదవ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎండి వసీం , అక్రమ్, గుడి నిర్మాణ కమిటీ సభ్యులు గజ్జి వీరభద్రం,మాధారబోయిన శ్రీను,ఎలుగోటి వెంకటేశ్వర్లు,ఆవుల పిచ్చయ్య,మల్లెబోయిన నాగరాజు, గొల్ల రాములు, వీరబాబు, బోళ్ల లక్ష్మణ్ , వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I Veluthuri Venkateswaralu (old Name), S/o. Guravaiah R/o. Gollapadu vill., Khammam dist. T.S.Have changed my name as VELUTURI VENKATESH, S/o. Guravaiah (new Name).R/o.Gollapadu vill., Khammam dist T.S. Here after my name known as VELUTURI VENKATESH S/o. Guravaiah (new Name)

# ఘనంగా సిపిఐ 99వఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**సీపీఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వాడవాడలా ఎగిరిన ఎర్రజెండా**

**- ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసింది ఎర్రజెండాలే**

**-సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గడ్డం మనోహర చారి, పత్తిపాటి నాగేశ్వరరావు**



**పినపాక, సూర్య (మేజర్‌న్యూస్)** – దేశానికి స్వాతంత్రం సిద్ధించక ముందే 1925లో ఆవిర్భవించిన సిపిఐ అప్పటినుండే ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం సాగిస్తోందని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గడ్డం మనోహరచారి, పత్తిపాటి నాగేశ్వరరావు అన్నారు. సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పినపాక మండల పరిధిలోని ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల పార్టీ కార్యాలయం వద్ద మండల సీనియర్ నాయకులు తంగేళ్లపల్లి వెంకన్న పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు పత్తిపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ మనిషిని మనిషి దోపిడి చేయని సమసమాజ నిర్మాణంకోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటివరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుదూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందని అన్నారు. పోరాటాలు, ఉద్యమాలతో ప్రజలకు, కార్మిక వర్గానికి అనేక హక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టామన్నారు. ఎందరో అమరవీరులు నేలకొరిగారని, మరెందరో ప్రజలకోసం తమ జీవితాలను త్యాగం చేశారని అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలన్నారు. అలాగే జానంపేట, వెంకటరావుపేట, జగ్గారం, మల్లారం గ్రామాలలో సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా పార్టీ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మండల కౌన్సిల్ ఐలయ్య,నరేష్,మంగయ్య,ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీల కుట్టు మిషన్లు పంపిణీ చేయాలి

**-మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా**



కొత్తగూడెం, సూర్య(మేజర్‌న్యూస్) – గత ప్రభుత్వ హయాంలో పేద మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలకు మంజూరు చేయబడిన కుట్టు మిషన్లను వెంటనే పంపిణీ చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ ను కోరారు. జిల్లాలో గల 5 నియోజక వర్గాల్లో, ప్రతీ నియోజకవర్గానికి 100 మందికి చొప్పున 500 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు కేటాయించి అర్హులైన వారి జాబితాను కూడా రూపొందించడం జరిగిందని, అందులో భాగంగా పినపాక నియోజకవర్గం తప్ప మిగిలిన కొత్తగూడెం, ఇల్లందు, భద్రాచలం, అశ్వరావుపేట, నియోజక వర్గాల్లో నేటి వరకు పంపిణీ జరగలేదని, ఎన్నికల కోడ్ ముగిసినందున అధికారులు కుట్టుమిషన్లను పంపిణీ చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం



టేకులపల్లి సూర్య (మేజర్‌న్యూస్) – భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు, అభిమానులు సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు గుగులోతు రామచందర్‌నాయక్ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, ఉద్యమాలపై వివరించారు. మత ఛాందసవాదుల నుంచి దేశాన్ని రక్షించేందుకు, ప్రజలకు విద్య, వైద్యం వంటి సౌకర్యాల కలత్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.స్వాతంత్ర్య పోరాటంలో సీపీఐ కీలకపాత్ర పోషించిందని, ఇప్పటికీ పెట్టుబడిదారి వ్యవస్థకు వ్యతిరేకంగా పార్టీ పోరా టం చేస్తోందని అన్నారు.సీపీఐ 1925లో పార్టీ ఎల్లప్పుడూ ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తోందన్నారు. దేశంలో ప్రజాపోరాటాలు నిర్వహిస్తూ పేదలను చైతన్య వంతులను చేస్తున్న పార్టీ సీపీఐ అన్నారు. దేశంలో కమ్యూనిస్టు పార్టీలే ప్రజా పోరాటాలు చేస్తున్నాయన్నారు. కార్మికులు, కర్షకుల సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తు అండగా ఉంటామన్నారు. భూమి, భూక్తి కోసం చేసిన పోరాటాల్లో 4వేల మంది కార్యకర్తలు చనిపోయారని తెలిపారు. కార్మిక, కర్షక హక్కులను కాపాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడతామన్నారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించిన సిపిఐ పురిటిలోనే ఎన్నో నిర్బంధాలు నీ పేదలు కుట్ర కేసులు ఎదుర్కొన్నదని, దేశ సమైక్యత సమగ్రత పరిరక్షణకు ఎందరో తమ ప్రాణాలు త్యాగం చేశారని, వారందరి త్యాగ ఫలితమే కమ్యూనిస్టు పార్టీ ఇటువంటి పార్టీ అధికారం లేకపోయినా దేశంలో పిడుతుల పక్షాన నిలబడి ఆలు పెరగని పోరాటం పట్టిమా తో ముందుకు దూసుకో పోతుందన్నారు. నేటి వర్తమాన రాజకీయ పరిస్థితులలో ఆర్థిక అరాచక శక్తులు చట్టసభలో అడుగుపెట్టి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ పేదలను మరింత పేదలుగా ధనవంతులను మరింత ధనవంతులుగా తయారు చేస్తున్న తరుణంలో ఎన్నో పార్టీలు అధికారం చెలాయించి పదేళ్ల అధికారాన్ని దూరమైతే కనుమరుగై పోయిన ఈ దేశంలో సంబండ వర్గాల ఆశాజ్యోతి గా నిలబడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ కి సమ్మనంతగా పార్టీని జెండాను భవిష్యత్ తరాలకు అందించడానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సభ్యుడు గుగులోతు రామచందర్ ,మండల సహాయ కార్యదర్శి ఎజ్జు భాస్కర్ ఏఐటియుసి మండల వైస్ ప్రెసిడెంట్ అయిత శ్రీరాములు, కంగాల రాంబాబు, గంగాల వెంకటేశ్వర్లు ,దానసరి సమ్మయ్య ,విజయలక్ష్మి, హమాలి వర్కర్స్ యూనియన్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీరాజ్ మంత్రి సీతక్కను కలిసిన సర్పంచ్ సుజాత

**–పలు సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం**



చుంచుపల్లి,సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్‌శాఖ మంత్రి దనసరి సీతక్కను గౌతమ్‌పూర్ సర్పంచ్ పోడియం సుజాత మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గౌతమ్‌పూర్ గ్రామ పంచాయతీలో ఉన్న సమస్యల గురించి వివరించి గ్రామ పంచాయతీలో ఉన్న పేద వారికి ఇంటి స్థలాలను ఇప్పించాలని కోరారు. సింగరేణి కాలరీస్ కంపెనీ కొత్తగా చేపట్టబోయే వికె 7 ఓపెన్ కాస్ట్ లో మొదటి ప్రాధాన్యత గౌథంపూర్ గ్రామస్థులకు కల్పించాలని, సింగరేణి కాలరీస్ కంపెనీ 5 సంవత్సరాల నుండి చెల్లించాల్సిన ఇంటి పన్నును గ్రామ పంచాయతీకి ఇప్పించాలని వివరించారు. సింగరేణి కాలరీస్ కంపెనీ వారి నుండి సిఎస్ఆర్ నిధుల కింద తడి, పొడి చెత్త వాహనం, ఆర్ఓ ప్లాంట్స్‌లను (వాటర్ ప్లాంట్) చుట్టూ పక్కల ఉన్న గ్రామ పంచాయతీలకు ఇచ్చారు కానీ గౌతమ్ పూర్ గ్రామ పంచాయతీకి ఇవ్వలేదన్న విషయాన్ని మంత్రికి తెలిపారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## రెండో విడత గొర్రెలు పంపిణీ అయ్యేలా కృషి చేయండి

**–టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములును కలిసిన యాదవసంఘ సభ్యులు**

సుజాతనగర్, సూర్య (మేజర్‌న్యూస్) – డీడీలు చెల్లించి ఏళ్లు గడుస్తున్నప్పటికీ గొర్రెల పంపిణీ కావడం లేదని ఈ విషయాన్నీ పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా గొర్రెల పంపిణీ జరిగేలా చూడాలని యాదవ సంఘ సభ్యులు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములును కోరారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించడంలో యాదవులు కీలక పాత్ర పోషించిన విషయం అధిష్టానానికి తెలుసని, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి.శ్రీనివాసరెడ్డి,వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల.నాగేశ్వరావు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి అతి త్వరలో రెండో విడత గొర్రెల పంపిణీ అయ్యేలా చూస్తానన్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు ఉమేత్తుల వెంకటేశ్వర్లు, బచ్చలకూర మల్లయ్య, జక్కుల.వెంకటకృష్ణ, పెరుగు.శంకరయ్య, జాల.రామారావు, జాల.వెంకటేశ్వర్లు తదితరులు నాగా సీతారాములును శాలువాతో సన్మానించి సత్కరించారు.



## వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలి : సీఐ శివప్రసాద్



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – రాష్ట్ర ప్రభుత్వం వాహనదారులకు బంపర్ ఆఫర్ ప్రకటించిందని ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘున కింద విధించిన చలాన్ల చెల్లింపునకు భారీగా రాయితీ ప్రకటిస్తూ సంచలనాత్మక నిర్ణయం తీసుకుందని ఈ.బయ్యారం సీఐ శివ ప్రసాద్ తెలియజేశారు. ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో ఆయన మాట్లాడుతూ వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్ల చెల్లింపునకు ఈ నెల 26 నుంచి జనవరి 10వరకు అవకాశం కల్పించిందని తెలియజేశారు. పెండింగ్ చలనాలు ఉన్న వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఐ కోరారు. ఆన్లైన్లో లేదా మీసేవ కేంద్రాల ద్వారా చెల్లింపులు చేసుకోవచ్చని తెలియజేశారు.

## మండల పూజల్లో పాల్గొన్న డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన అయ్యప్ప దేవస్థానంగా పేరొందిన పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో ఈ నెల 26, 27 తేదీల్లో మండల పూజలు జరగనున్నాయి. మొదటిరోజు మంగళవారం దేవాలయం ప్రధాన పూజారి మాధవన్ నంబుద్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు, దేవస్థాన కమిటీ సభ్యులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బందెల శ్రీనివాస్, కనగాల రాంబాబు, మిరియాల కమలాకర్, కాల్వ భాస్కర్, మేడిద సంతోష్ గౌడ్, వేమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలే సీపీఐ ఆయుధం..

**-త్యాగాలతోపునీతమైన చరిత్ర సిపిఐది.**

**-అమరుల త్యాగాలు వృదాకానివ్వం**

**-సీపీఐ రాష్ట్ర సమితి**

**సభ్యులు ముత్యాల విశ్వనాథం.**

**- ఘనంగా సీపిఐ 99వ వార్షికోత్సవాలు**



**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్)** – ప్రజా ఉద్యమాలే సీపీఐకి ఆయుధమని, మనిషిని మనిషి దోపిడి చేయని సమసమాజ నిర్మాణంకోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటివరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుదూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పునరుద్ఘాటించారు. సిపిఐ 99వ ఆవిర్భావ వార్షికోత్సవాలను పాల్వంచలోనీ చంద్ర రాజేశ్వరరావు భవన్ (సీపీఐ కార్యాలయం వద్ద) ఘనంగా నిర్వహించారు. కార్యలయం ఎదుట అరుణ పతాకాన్ని ఆవిష్కరించి, 99వసంతాల ప్రత్యేక కేకేను కట్ చేశారు. అనంతరము వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన అరుణ పతకాలను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో అయిన మాట్లడుతూ కార్మిక, కర్షక, ప్రజల కోసం, ప్రజా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసే సత్తా కమ్యూనిస్టలకే ఉంది అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం, పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర ఉద్యమాలతో ప్రజా చైతన్యాన్ని రగిలించిన పార్టీ సిపిఐ ఎన్నో త్యాగాలు చేస్తూ బ్రిటీష్ కాలం నుండి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండేందుకు ఏర్పడిందని స్పష్టం చేశారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజా హక్కుల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. 99ఏండ్ల సుధీర్ఘ ప్రస్తానంలో సిపిఐ నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలతో ప్రజలకు, కార్మికవర్గానికి అనేక హక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టిట్టామని, ఎందరో అమరవీరులు నేలకొరిగారని, మరెందరో ప్రజలకోసం తమ జీవితాలను త్యాగం చేశారని వారి ఆశయాలను సాధించేందుకు పార్టీ శ్రేణులు అనునిత్యం శ్రమించాలని కోరారు. ఉద్యమాలు నిర్వహించి నిర్మాణపరంగా గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసే విషయంలో ప్రతి కార్యకర్త కృషిమరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసుమలీ సాయిబాబు, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, గుండాల నాగరాజు, సుధాకర్, సీపీఐ, ప్రజాసంఘాలు నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శీను, నరహరి నాగేశ్వరరావు, ఉపేంద్ర చారి, రాకేష్, వైఎస్ గిరి, జ్యోతుల రమేష్, కోరే కృష్ణ, చేరాలు, బిక్కులాల్, సంఘమిత్ర, మన్నెం వెంకన్న, పున్నరావు, అశోక్, ఇట్టి వెంకట్రావు, జకరయ్య, వర్క అజిత్, రాజు, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, వెంకన్న, సాయి, రవి, కిరణ్, సూరజ్, కొత్త సురేష్, నల్లురి సురేష్, వీసం రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రాలను అదనంగా ఏర్పాటు చేయాలి

**-బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ యెర్రా కామేష్**



కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్ న్యూస్) – నియోజకవర్గంలో ఆధార్ కేంద్రాలను అదనంగా ఏర్పాటు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధార్ కార్డులో కొత్త కొత్త సమస్యలు వస్తున్నాయని వాటిని పరిష్కరించుకోవాలంటే ఆధార్ సెంటర్లు తక్కువగా ఉన్నాయన్నారు. ఆధార్ కార్డుకు మొబైల్ నెంబర్ లింక్ చేయాలన్నా సరే ఆధార్ కార్డులో పుట్టిన తేదీ సంవత్సరం తదిత వివరాలు పొందుపరచాలన్న చాలా సమయం పడుతుందని మీ సేవ కేంద్రాలో రోజుకు నలభై మందికి,మిగత కేంద్రల్లో కేవలం ముప్పై మందికి మాత్రమే టోకెన్లు జారీ చేయడంతో జిల్లా కేంద్రంతో పాటు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి ప్రజలు చలిలో వచ్చి ఆధార్ కేంద్రాల వద్ద అర్ధరాత్రి నుండే క్యూలైన్ లో పడిగాపులు పడాల్సి వస్తోందన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కావడంతో చాలా సమస్యలపై ప్రజలు ఇక్కడికి వస్తున్నారని తెలిపారు. ఆధార్ సంబంధిత సమస్యలపై అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రామవరం,రుద్రంపుర్, సుజాతనగర్,చుంచూపల్లి,నవభారత్,పాల్వంచ,పెద్దమ్మతల్లి దేవాలయం తదితర ప్రాంతల్లో కొత్తగా ఆధార్ కేంద్రాలను మంజూరు చేయాలని, అదేవిధంగా ఉన్న ఆధార్ కేంద్రాల్లో కౌంటర్లు పెంచి ఎక్కువ మందికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆధార్ కార్డులో మార్పులు, చేర్పుల కొరకు ప్రజలు నానా ఇబ్బందులూ పడుతున్నా నియోజకవర్గంలో పట్టించుకునే నాథుడే కరువయ్యాడని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సలహదారు గంధం మల్లికార్జున్ రావు,చేనిగారాపు నిరంజన్ కుమార్,నాగుల రవికుమార్,అల్లకొండ శరత్, తదితరులు పాల్గొన్నారు.

## రాబిన్ హుడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివాసీలకు రగ్గులు పంపిణీ



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)– చలి తీవ్రత దృష్ట్యా గిరిజన గ్రామాలు అయిన చర్ల దుమ్ముగూడెం మండలాల్లో గిరిజన వృద్ధులకు హైదరాబాద్ కు చెందిన రాబిన్ హుడ్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో రగ్గులు, చలి కోట్లను అందచేసారు. చర్ల మండలంలోని మారుమూల అటవీప్రాంత గ్రామాలయిన చెన్నాపురం, ఎర్రంపాడు, రాళ్లాపురం, కందిపాడు గ్రామాలకు చెందిన 350 కుటుంబాలకు రగ్గులను అందచేసారు. వనవాసీ కళ్యాణ పరిషత్ సౌజన్యంతో రాబిన్ హుడ్ ఆర్మీ ప్రతినిదులు రగ్గులను గిరిజనులకు అందచేసారు. అనంతరం చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ది నిలయం కు చెందిన 26 మంది విద్యార్దులకు చలి కోట్లను అందచేసారు. హైదరాబాదులో పలువురు దాతల నుండి సేకరించిన విరాళాలతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. గతంలో జిల్లాలోని పినపాక, కరకగూడెం మండలాలలో సైతం తమ సంస్ద ద్వారా గిరిజనులకు సోలార్ దీపాలు, దుస్తులను అందచేసినట్లు రాబిన్ హుడ్ ప్రతినిదులు వెల్లడించారు. ఇక్కడి గిరిజనులు తమపట్ల చూపిన ప్రేమాబిమానాలు ఎన్నటికి మరిచిపోలేనిదనని, వారు ఇచ్చిన ఉత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.



## ఘనంగా సిపిఐ పార్టీ 99 వ ఆవిర్భావ దినోత్సవం






దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు యార్లగడ్డ భాస్కరరావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో సిపిఐ పార్టీ సభ్యులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పేదలకు వేలాది ఎకరాలుపేదలకు పేదలకు పేదలకు స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద సిపిఐ నాయకుడు యార్లగడ్డ ఈశ్వరరావు జెండా ఆవిష్కరణ నిర్వహించారు. అనంతరం జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు మాట్లాడుతూ 1925 సంవత్సరంలో డిసెంబర్ 26వ తేదీన పార్టీ ఆవిర్భావం జరిగిందని నాటి నుండి నేటి వరకు పేద ప్రజల శ్రేయస్సు కోసం ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించిందన్నారు. పేదలకు వేలాది ఎకరాలు భూమిని పంపిణి చేసిన ఘనత సిపిఐకి ఉందని, కార్మికుల పక్షాన, కర్షకుల పక్షాన పోరాడింది ఒక సిపిఐ పార్టీయెనని అన్నారు. ప్రజా సమస్యలు ఉన్నంతకాలం సూర్యచంద్రులు ఉన్నంతకాలం సిపిఐ పార్టీ సజీవంగానే ఉంటుందని రాబోవు కాలంలో ఎర్రజెండా పాలన తప్పకుండా వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ క్రమంలోనే మండలంలో ఉన్న అన్ని శాఖలలో పార్టీ జెండాలు ఘనంగా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి సుంకుపాక ధర్మ, బెజవాడ రాము, లక్ష్మీనారాయణ, శ్రీమన్నారాయణ, ఈశ్వరి, జానీ వేగం, జాన్ బి, నక్క నాగమణి, మురళి, నల్లా ప్రసాదు, గాజు బోయిన కృష్ణవేణి, మిరియాల వీరలక్ష్మి,సుబ్బలక్ష్మి, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

## సీతాకాలంలో జాగ్రత్తగా ఉండాల్సిందే

**– ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మధు**



పినపాక,సూర్య (మేజర్ న్యూస్ )– శ్వాసకోశ, ఈఎన్‌టీ సమస్యలున్న వారు సీతాకాలంలో జాగ్రత్తగా ఉండాలని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ మధు సూచించారు. మంగళవారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన మాట్లాడుతూ జ్వరం, దగ్గు, జలుబు వంటి సమస్యలుంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలన్నారు. నీటిని కాచి, చల్లార్చి వడపోసుకుని తాగాలని, వెచ్చని దుస్తులు ధరించాలని సూచించారు. శరీరం పూర్తిగా కప్పి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. చల్లటి పానీయాలు, ఐస్‌క్రీమ్ తినవద్దని, ఫ్రిజ్ నీళ్లు అసలు తాగవద్దని సూచించారు. వేడి ఆహారమే తీసుకోవాలన్నారు. పొగమంచు బారిన పడకుండా ఉండడానికి ఉదయం మాస్కులు ధరించాలని, దగ్గు, జలుబ్బు, ఫ్లూ, జ్వరం ఉంటే ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. మధుమేహం, గుండెజబ్బులు ఉన్నవారికి జాగ్రత్తలు తప్పనిసరి అని తెలిపారు.వృద్ధులు, చిన్నారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## డిసెంబర్ 28 నుంచి గ్రామ సభలు

**-తహసిల్దార్ వీరభద్రప్రసాద్**




పినపాక సూర్య (మేజర్ న్యూస్)– మండలంలో వ్యాప్తంగా ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గ్రామ సభలు నిర్వహించనున్నామని తాసిల్దార్ వీరభద్ర ప్రసాద్ తెలియజేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలకు సంబంధించి ప్రజల నుంచి గ్రామ, వార్డు సభల్లో దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. మండలంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంపీఓ మండలానికి బాధ్యత వహిస్తారన్నారు. వీరికి సహకరించడానికి దిగువ స్థాయిలో సిబ్బందిని నియమిస్తున్నట్లుగా తెలియజేశారు.

# ఘనంగా సిపిఐ పార్టీ 99వ ఆవిర్భవ దినోత్సవం



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని సిపిఐ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ 99వ ఆవిర్భవ దినోత్సవానికి మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమట వెంకటేశ్వరరావు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ భారత కమ్యునిస్టు పార్టీ సీపీఐ 99 వ వసంతం లోకి అడుగుపెట్టిందన్నారు. 1925 డిసెంబర్ 26 న కాన్పూర్ లో ఆవిర్భవించిన సీపీఐ పురిటిలోనే ఎన్నో నిర్బంధాలు,నిషేధాలు,కుట్ర కేసులు ఎదుర్కొంది,దేశ సమైక్యత సమగ్రత పరిరక్షణకు ఎందరో తమ ప్రాణాలు త్యాగం చేశారన్నారు. ఎటువంటి అధికారం లేకపోయినా దేశంలో పీడితుల పక్షాన నిలబడి అలుపెరుగని పోరాట పటిమ తో ముందుకు దూసుకు పోతుందని, నేటి వర్తమాన రాజకీయ పరిస్థితుల్లో ఆర్థిక అరాచక శక్తులు చట్టసభల్లో అడుగుపెట్టి కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ పేదలను మరింత పేదలుగా ధనవంతుల మరింత ధనవంతులు గా తయారుచేస్తున్న తరుణంలో,ఎన్నో పార్టీలు అధికారం చెలాయించి పదేళ్లు అధికారానికి దూరమైతే కనుమరుగై పోయిన ఈ దేశంలోసబ్బండ వర్గాల ఆశాజ్యోతి గా నిలబడుతూన్న భారత కమ్యునిస్టు పార్టీకి, సమున్నతంగా పార్టీ నీ జెండాను భవిష్యత్ తరాలకు అందించడానికి కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపి పార్టీ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్,సిపిఐ అశ్వాపురం మండలం సహకార కార్యదర్శులు, మేలపుర సురేందర్ రెడ్డి, రాయపూడి రాజేష్, ఈనపల్లి పవన్ సాయి, చింతకాయల అప్పారావు, ముత్తబోయిన వెంకటేశ్వర్లు, రెడ్డిబోయిన వెంకన్న, ఇరుగు శ్రీకాంత్, తెల్ల వెంకటరమణ, వీరబోయిన జయంతి, తేజవత్ జయమ్మ, తురక అచ్చమ్మ, బెజ్జనబోయిన నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జెండాను ఆవిష్కరించిన ఏపూరి బ్రహ్మం




ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) – భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 98వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా స్థానిక జగదాంబ సెంటర్లో గల సిపిఐ స్థూపం వద్ద పార్టీ జిల్లా రైతు సంఘం కార్యదర్శి ఏపూరి బ్రహ్మం పార్టీ జెండాను ఆవిష్కారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రైతు సమస్యలపై పార్టీ పోరాడుతుందని, ఎర్రజెండా నీడలో అనేక మంది రైతులు తమ హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడంలో విఫలమైపోయాయని బ్రహ్మం విమర్శించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అనేక మంది రైతులు తనువులను చాలించాలని, రైతు లేనిదే రాజ్యం లేదన్న విషయాన్ని పాలకులు మర్చిపోవద్దని బ్రహ్మం విజ్ఞప్తి చేశారు.

## ఏజెన్సీ చట్టాలను ప్రభుత్వం గౌరవించాలి



అశ్వారావుపేట, సూర్య(మేజర్న్యూస్)– ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక ప్రజల వద్దకు పాలన పేరు తోటి నిర్వహిస్తున్నటువంటి పథకాలకు సంబంధించి అన్ని కూడా ఏజెన్సీ చట్టాలకు లోబడి మాత్రమే ప్రభుత్వ పథకాలు మంజూరు అయ్యేలా చూడాలని ఆదివాసి సేన రాష్ట్ర సహాయ కార్యదర్శి ఊకే రవి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని వాగొడ్డుగూడెం గ్రామంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ దానికి ఆదివాసీ, పీసా చట్టాలకు వ్యతిరేకంగా ఎంపికలు జరిపి ఆదివాసి చట్టాలకు హక్కులకు తూట్లు పొడిచే విధంగా చేయవద్దని ప్రభుత్వాన్ని కోరారు. నియోజకవర్గ పునర్విభజన విషయంలో కూడా ఆదివాసీల స్వయంపాలన,ఏజెన్సీ ప్రాంత చట్టాలు హక్కులు పరిపాలనకు సంబంధించిన విషయాలను పరిగణలోకి తీసుకొని యధాతథంగా కొనసాగించాలని వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన నాయకులు కురసం బాబూరావు కనితి వెంకటేష్ వగ్గేల రామకృష్ణ వెంకటేష్ కొర్స సహదేవుడు, కొర్స వెంకటేష్, సొందెం సుమన్, రమేష్, మహిళా, రైతు,కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ సేవయే లయన్స్ క్లబ్ లక్ష్యం

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్డ్ ఆధ్వర్యంలో పాల్వంచ మండలంలో గల కోయ గట్టు సీతారాంపురంలోని 100 మంది నిరుపేద గిరిజనులకు రూ 15 వేల విలువగల రగ్గులను క్లబ్ అధ్యక్షులు లయన్ చేపూరి బ్రహ్మాచారి మంగళవారం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి జిల్లా సర్వీస్ కోఆర్డినేటర్హొలయన్ ఆరుద్ర సత్యనారాయణ, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మానవ సేవయే లయన్స్ క్లబ్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ లయన్ మాడిశెట్టి రాజ మనోహర్, కోశాధికారి లయన్ కాటా నవీన్ , సీనియర్ నాయకులు లయన్ పుట్టా నాగేశ్వరరావు, .పాకాలహొపాటి రోశయ్య చౌదరి, పోట్రూ సతీష్ ,బంద్రుగొండ గ్రామ సర్పంచ్హొహటిగెల పద్మ ,ప్రజాపంథా నాయకులు నిమ్మల రాంబాబు, ప్రగతి శీల నాయకులు నీలం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**–పేద ప్రజలకు కార్మిక వర్గానికి అండ ఎర్ర జెండా**

**–రేసు ఎల్లయ్య సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు**





ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ గ్రామాన సిపిఐ పతాకాలను ఎగరవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో సిపిఐ స్థూపం వద్ద మండల కమిటీల ఆధ్వర్యంలో సిపిఐ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య ఆవిష్కరించారు. అనంతరం రేసు ఎల్లయ్య మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో సిపిఐ ఆవిర్భావం జరిగిందని నాటి నుండి నేటి వరకు పేదరిక నిర్మూలన జరగాలని అంటరానితనాన్ని రూపుమాపాలని, ఉన్నవాడు లేనివాడు అనే తారతమ్యం పోవాలని, అందరికీ సమానత్వం రావాలని, దున్నేవాడికే భూమి నినాదంతో అనేక పోరాటాలు ఉద్యమాలు కొనసాగించిందన్నారు. భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి ,వేలాది ఎకరాలను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీలదని, ఆ పార్టీలో పని చేయడం మన అదృష్టం అని వారు అన్నారు. పేద ప్రజలకు అండగా, కార్మిక హక్కుల సంక్షేమం కోసం, కర్షకుల కోసం, సిపిఐ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో వేలాదిమంది ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటాలు కొనసాగించారని ,వారి పోరాట ఫలితంగానే పేద ప్రజలకు అనేక హక్కులు సాధించడం జరిగిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సిపిఐ అలుపెరగని పోరాటాలు కొనసాగించిందని తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం జరిగిన పది సంవత్సరాలు జరిగిన నేటికీ ఆ ఫలాలు అందరికీ అందడం లేదని వారన్నారు. అధికారం ఉన్నా లేకున్నా పేద ప్రజల కోసం సిపిఐ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని దానికి మీరంతా అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. ఈ జెండావిష్కరణ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి నరెడ్ల రాంబాబు,రేసు సురెందర్, కండె రాంబాబు,నాని,నరెడ్ల శ్రీను,రెడ్డి మల్ల రాజు సమ్మయ్య,సిద్దు,వెంకటేశ్వర్లు,సుధాకర్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవం

**– ఎర్రజెండా ఎగురేసిన సీనియర్...**



భద్రాచలం, సూర్య(మేజర్ న్యూస్) – భారతకమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక సిపిఐ డివిజన్ కార్యాలయంలో సీనియర్ నాయకులు వాతాడి దుర్గారావు అరుణపతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయనతో పాటు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ మాట్లాడుతూ ఈ పొద్దు ఉన్నంతకాలం ఎర్రజెండా రెపరెపలు ఉంటాయన్నారు. కమ్యూనిస్టులకు పదవులు, అధికారాలు ముఖ్యంకాదని, పేదల పక్షాన పోరాడటమే తమ ఎజెండా అన్నారు. పేదప్రజల పక్షాన పోరాడేందుకు తుదిదాకా అలుపెరగని పోరాటాలు చేస్తామని చెప్పారు. ఎప్పటికీ ఎర్రజెండాను క్రిందపడనివ్వమని, పడదని చెప్పారు. నాటి నుండి నేటి వరకు ఉధ్యమాలతో ప్రజల్లో చైతన్యాన్ని రగిలిస్తూ పెత్తందారులు, ప్రజావ్యతిరేకుల నడ్డి విరిస్తూ అభాగ్యులకు అండగా నిలుస్తోందన్నారు. రాబోయే రోజుల్లో సైతం ఎంతటి అవరోధాలు, ఆటంకాలు, అడ్డంకులు వచ్చినా ప్రజాపక్షాన పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ఎస్ నాయుడు, ఎపూరి వెంకటేశ్వరరావు, శివాజీ, సాయిలి గంగాధర్, త్రిమూర్తులు, మహేష్, బాలరాజు, శోభన్, కళ్యాణ్, కుమారి, వెంకటమ్మ, వెంకట్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

అశ్వారావుపేట, సూర్య(మేజర్న్యూస్)–అశ్వారావుపేట లయన్స్క్లబ్ ఆధ్వర్యంలో అనాధలకు మంగళవారం దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. పట్టణంలోని అమ్మసేవా సదనం అనాధాశ్రమంలోని వృద్ధులకు జిల్లా కోఆర్డినేటర్ జెల్లా దశరధి సహాయ సహకారాలతో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్న నేపధ్యంలో లయన్స్క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేయడం పట్ల వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్క్లబ్ అధ్యక్షులు దూపకుంట్ల దుర్గారావు,సభ్యులు జూపల్లి బ్రహ్మారావు, చల్లా రామారావు, రీజియన్ చైర్పర్సన్ పుట్టా వెంకన్న, జిఎస్టీ కోఆర్డినేటర్, అమ్మసేవా సదనం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- గ్రామ, వార్డు సభలను కట్టుదిట్టంగా నిర్వహించాలి
- పంచాయతీ, మున్సిపాల్టీలలో టీములు ఏర్పాటు చేయాలి
- ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు
- సభ నిర్వహణకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక









**కొత్తగూడెం,సూర్య (మేజర్‌న్యూస్)** – ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న గ్రామ, వార్డు సభలను కట్టుదిట్టంగా నిర్వహించుటకు షెడ్యూల్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. మంగళవారం ఖమ్మం ఐడిఓసి కార్యాలయంలో ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమంలో గ్రామ, వార్డు సభల నిర్వహణపై పంచాయతీ రాజ్, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపిడివోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాలక్ష్మీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించాలని చెప్పారు.ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాల్టీలలో టీములు ఏర్పాటు చేయాలని, ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు.ఈనెల 27వ తేదీ వరకు అన్ని గృహాలకు ప్రజాపాలన దరఖాస్తులు అందచేయాలని, లబ్ధిదారులు ముందుగానే దరఖాస్తు నింపుకొని గ్రామ సభకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తు నింపుటకు హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని చెప్పారు. కౌంటర్లల్లో మహిళలకు, వయోవృద్దులకు, దివ్యాన్గులకు ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు, ప్రభుత్వ సెలవులు మినహాయించి అన్ని కార్యాలయ పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలోని ప్రతి వార్డులలో సభ నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలం పరిధిలో తహసిల్దార్, ఎంపీడీవో ఆధ్వర్యంలో రెండు బృందాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి బృందం రోజుకు రెండు గ్రామాల చొప్పున ఉదయం 8 నుంచి 12 గంటల వరకు , మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండు షిఫ్టు లల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. గ్రామసభల నిర్వహణకు సంబంధించి ముందస్తు తయారు చేసిన షెడ్యూలు ప్రకారం సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని ఆదేశించారు. ప్రజాపాలన నిర్వహణపై మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించుకుని తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకోవాలని చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీలో, మున్సిపల్ వార్డులో ప్రజా పాలన సభ ఎప్పుడు నిర్వహిస్తున్నామనేది ప్రజలకు ముందస్తుగా తెలియజేసేందుకు టామ్ టామ్ లు వేయించాలని చెప్పారు.ప్రజాపాలన సభ నిర్వహణకు అవసరమైన మౌళిక సదుపాయాలు త్రాగునీరు, కుర్చీలు, అవసరమైన బల్లలు, షామియానాలు ఏర్పాటు చేయాలని చెప్పారు.దరఖాస్తుతో పాటు రేషన్ కార్డు,ఆధార్ కార్డు జిరాక్స్ తో పాటు కుటుంబ పెద్ద పాస్ ఫోటో జత చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం 27వ తేదీన ప్రజాపాలన దరఖాస్తు ఫారాలు విడుదల చేస్తుందని వెంటనే మండలాలకు పంపిణీ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జెడ్పీ సీఈఓ ను ఆదేశించారు. ప్రతిరోజు ప్రజాపాలన సభలలో తీసుకునే దరఖాస్తులను ఎప్పటికప్పుడు కంప్యూటర్లో నమోదు చేయాలని, దరఖాస్తుదారునికి రసీదు అందించాలని, ప్రజాపాలన సభ నిర్వహణకు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని వారిని భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపల్ వార్డులో ప్రజాపాలన సభల నిర్వహణకు ఇంచార్జి లను ఏర్పాటు చేయాలని, గ్రామ సభలలో ఎన్ని కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు.ఎస్పి డాక్టర్ వినీత్ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో డిఎస్పి, మున్సిపల్ స్థాయిలో సీఐ, గ్రామస్థాయిలో ఎస్ ఐ బందోబస్తు విధులను పర్యవేక్షణ చేస్తారని చెప్పారు. దరఖాస్తులు ఇచ్చుటలో కౌంటర్లు వద్ద రద్దీ నియంత్రణ చర్యలు చేపట్టాలని చెప్పారు.రద్దీ ఉంటే ముందస్తుగా టోకెన్లు జారీ చేయాలని చెప్పారు. ప్రజాపాలన గ్రామసభ నిర్వహించే ప్రదేశం, సమయం, వివరాలు ముందస్తుగా ప్రచారం చేయాలని చెప్పారు.గ్రామసభ నిర్వహణ సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్, ఖమ్మం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి, భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్లు డాక్టర్ రాంబాబు, మధుసూదన్ రాజు, జడ్పి సీఈవో విద్యాలత, డిపిఓ రమాకాంత్, అన్ని శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో అన్న, వస్త్ర దానం చేయడం సంతోషకరం





**– ఎమ్మెల్యే కోరం కనకయ్య.**

ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – పట్టణపరిధిలోని సిఎస్ఐ చర్చ్ ఆధ్వర్యంలో క్రైస్తవ పెద్దలు క్రిస్మస్ పండగ సందర్భంగా పేదలకు ప్రతి సంవత్సరం అన్నదానం, వస్త్ర దానం కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం మున్సిఫ్ కోర్టు సమీపంలో గల సిఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న,వస్త్రధానం కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీఎస్ఐ చర్చి వారు ప్రతి సంవత్సరం పేదలను గుర్తు చేసుకోవటం చాలా సంతోషకరమైన విషయం అని ఇలాంటి కార్యక్రమాలు సిఎస్ఐ చర్చ్ వారు బాగా చేస్తుంటారని ఇలాగే ప్రతి క్రైస్తవ చర్చి ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం వస్త్ర దానం చేయాలని చేసేందుకు క్రైస్తవ సోదరులు ముందుకు రావాలని ఆయన అన్నారు. క్రైస్తవ చర్చి సోదరులు చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ రేవా ఫ్రాంక్లిన్, సుధాకర్, సెక్రెటరీ యేసు రత్నం, జయరాజ్,స్త్రీల మైత్రి ప్రెసిడెంట్ సామ్రాజ్యం, సెక్రెటరీ నిర్మల జ్యోతి, ట్రెజరర్ మేరీ జాన్, స్త్రీల మైత్రి గ్రూప్ సెక్రెటరీ కొత్తూరు సుకన్య, తదితరులు పాల్గొన్నారు.

## రేపు ప్రజాపాలన పై గ్రామసభలు

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్): మండలంలో ప్రజా పాలనపై గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు మండల తహసిల్దార్ కృష్ణవేణి, మండల అభివృద్ధి అధికారి వీరబాబు లు తెలిపారు. తెలంగాణా ప్రభుత్వం ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువలోకి తేవడానికి మరియు ప్రభుత్వం యొక్క ఆరు హామీలను నెరవేర్చేందుకు గాను ది.28.12.2023 నుండి 06.01, 2024 వరకు(8) రోజులు మండలం లోని అన్ని గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఇట్టి గ్రామసభల నిర్వహణకు గాను టేకులపల్లి మండలంలో (6) గురు అధికారులు టీం లీడర్లు గా (6) టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలోని 36 గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించుటకు ముందు రోజున గ్రామపంచాయతీ వారు సరఫరా చేసిన నిర్ణీత దరఖాస్తు ఫారం ను నింపి ఉంచుకొని, అట్టి ధరఖాస్తునకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు వంటి డాక్యుమెంట్ల జిరాక్సు ప్రతులను జతచేసి గ్రామసభ జరిగే రోజున కౌంటరు నందు సమర్పించి రసీదును తీసుకోవాలని అన్నారు. జరుగు గ్రామసభ ఉదయం 8 గంటల నుండి 12గంటల వరకు మరియు మద్యాహ్నం 2 గంటల నుండి 6 గంటల వరకు నిర్వహించబడుతుందని,ఇట్టి గ్రామసభలకు గ్రామస్తులందరూ, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచులు, వార్డు మెంబర్లు, యం.పి.టి.సి సభ్యులు గ్రామా సభలకు హాజరు కావాలని కోరారు.

# నేడు సింగరేణి ఎన్నికలు

## –అన్ని ఏర్పాట్లు పూర్తి

కొత్తగూడెం సింగరేణి, సూర్య ( మేజర్ న్యూస్)– సింగరేణి సంస్థ లో గుర్తింపు సంఘం ఎన్నికల కోసం సర్వం సిద్ధమైంది. నేడు కేంద్ర కార్మిక శాఖ వారి ఆధ్వర్యంలో రహస్య బ్యాలెట్ పద్దతిలో ఈ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం అన్ని ఏరియాల్లో 39,773 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. సింగరేణిలో మొట్టమెదటి సారిగా 1998 సెప్టెంబర్ 9న , చివరగా 2017న అక్టోబర్ 5న గుర్తింపు ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు ఏడో దఫా జరుగుతున్న గుర్తింపు ఎన్నికల ప్రక్రియలో మొత్తం 13 యూనియన్లు ఎన్నికల్లో పోటీ పడుతున్నాయి. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. కేంద్ర కార్మిక శాఖ గుర్తించిన విధంగా కంపెనీలోని 11 ఏరియాలలో 84 పోలింగు కేంద్రాలను ఏర్పాటు చేశారు. కార్పొరేట్ ఏరియా, సింగరేణి భవన్ హైదరాబాద్, కొత్తగూడెం (రుద్రంపూర్) ఏరియా, ఇల్లందు ఏరియా, మణుగూరు ఏరియా, రామగుండం ఏరియా –1, రామగుండం ఏరియా – 2, రామగుండం ఏరియా– 3 (అడ్రియాల కలుపుకుని), భూపాలపల్లి ఏరియా, బెల్లంపల్లి ఏరియా, మందమర్రి ఏరియా, శ్రీరాంపూర్ ఏరియాలో కలిపి మొత్తం 84 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికలు సాధారణ ఎన్నికల పద్ధతి లోనే నిర్వహించటం జరుగుతుంది కనుక పోలింగ్ సిబ్బందిని, పోలీస్ సిబ్బందిని, కౌంటింగ్ సిబ్బందిని ఆరు జిల్లాల కలెక్టర్ల కార్యాలయం వారు ప్రతిపాదించిన రెవెన్యూ, ఇతర ప్రభుత్వ శాఖల నుండి నియమించటం జరిగింది. 23న పోలింగ్ సిబ్బందికి, కౌంటింగ్ సిబ్బందికి కొత్తగూడెం, రామగుండం, మందమర్రి, భూపాలపల్లి లలో (రీజియన్ ల వారీగా) శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులను ఆయా జిల్లాలకు సంబందించిన ఆర్.డి.ఒ. స్థాయి అధికారి, కేంద్ర కార్మిక శాఖ నుంచి రీజినల్ లేబర్ కమిషనర్ (సెంట్రల్), అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సెంట్రల్), (అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు), లేబర్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారి (సెంట్రల్) నిర్వహించారు. ఈ ఎన్నికలను నిర్వహించేందుకు వీలుగా కేంద్ర కార్మిక శాఖకు సంబంధించిన అధికారులు మొత్తం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఆయా జిల్లా కలెక్టర్లు నియమించిన ఆర్.డి.ఒ స్థాయి అధికారులు, తహసీల్దారులు, తగినంత పోలీస్ సిబ్బంది కూడా కంపెనీ వ్యాప్తంగా ఆరు జిల్లాలలో జరుగుచున్న కార్మిక సంఘాల ఎన్నికలు సాఫీగా జరిగేలా చూసేందుకు సంసిద్ధంగా ఉన్నారు. సింగరేణి యాజమాన్యం అందరినీ సమన్వయం చేసుకుంటూ గుర్తింపు ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏరియాలలో ఏర్పాట్లను పూర్తి చేశారు. బుధవారం ఉదయం 7.00 గం.ల నుంచి సాయంత్రం 5.00 గం.ల వరకు నిర్వహించే ఈ ఎన్నికలలో ఎన్సి డబ్ల్యూ ఏ ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రతి ఓటరు ఉద్యోగి విధిగా తమ గుర్తింపు కార్డును వెంట తీసుకొని ఓటు హక్కు వినియోగించుకోవాలని అధికారులు తెలిపారు. ఎన్నికలు శాంతియుత, సుహృద్భావ వాతావరణంలో నిర్వహించటానికి గాను కార్మికులు, కార్మిక సంఘాలు, అధికారులు, కేంద్ర కార్మిక శాఖ అధికారులు, రెవెన్యూ, పోలీస్, ప్రెస్ సిబ్బంది అందరూ సహకరించవలసినదిగా యాజమాన్యం కోరింది.



# శ్రీ విద్య ,శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

**-విద్యాశాఖ అధికారులను శాసించే స్థాయికి వెళ్లిన యాజమాన్యాలు**
**-టీచర్స్, వర్కర్స్‌కు కనీసం వేతనం ఇవ్వని యజమాన్యాలు**
**-ఎస్ఎఫ్ఐ, పిడిఎస్ యూ నాయకులడిమాండ్**



భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – విద్యార్థుల దగ్గర ఎక్కువ ఫీజులు వసూలు చేస్తూ విద్య అనే పేరుతో వ్యాపారం చేస్తున్న శ్రీ విద్యా, శ్రీ చైతన్య స్కూల్స్ యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ, పిడిఎ ఎస్ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 25,26 తేదీలలో ప్రభుత్వ ప్రైవేటు అన్ని పాఠశాలలకు సెలవులు ప్రకటించగా, పట్టణంలో ఉన్న శ్రీ విద్య, శ్రీ చైతన్య స్కూల్స్ యాజమాన్యం మాత్రం ప్రభుత్వం ప్రకటనలకు వ్యతిరేకంగా స్కూల్స్ నడిపిస్తున్నారని ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యూ విద్యార్థి నాయకులు మండిపడ్డారు. ఆదివారాలు, పండగలకు అన్ని పాఠశాలలకు సెలవులు ఉన్నప్పటికి ప్రభుత్వ ప్రకటనలను బేఖాతరు చేస్తూ ర్యాంకుల కోసం మాత్రమే శ్రీవిద్య, శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యాసంస్థలు యాజమాన్యం స్కూల్స్ నడిపిస్తున్నారని, తెలుసుకున్న విద్యార్థి సంఘాలు అక్కడికి చేరుకొని ప్రిన్సిపాల్ ను స్కూల్స్ ఎందుకు నడిపిస్తున్నారని అడగగా విద్యార్థి సంఘం నాయకులకు విద్యాసంస్థల సంస్థ యాజమాన్యానికి మధ్య స్వల్ప ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. శ్రీవిద్య ,శ్రీ చైతన్య యాజమాన్యాని ,వామపక్ష విద్యార్థి సంఘాలు ఫోన్ లో అందుబాటులోకి తీసుకొని పబ్లిక్ హాలిడే ఉందని పిల్లలను, టీచింగ్ స్టాఫ్ ని పంపించాలని కోరగా యజమాన్యం వారు విద్యార్థి సంఘాలను లెక్కచేయకుండ మీరు ఎవరు? మాకు చెప్ప డానికి? మీరు చెప్పినంత మాత్రాన మేము స్కూలు ముసుకోవలా ! మాకు చాలా పనులూ ఉంటాయి. పంపించం అని దురుసుగా అహంకార భావంతో అని ప్రవర్తించారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రులను పీడిస్తూ అతిక ఫీజులు వసూలు చేస్తున్న శ్రీవిద్య, శ్రీ చైతన్య స్కూల్స్ పై చర్యలు తీసుకోవలని విద్యార్థి సంఘాలు డి ఈ ఓతో చరవాణి ద్వారా కంప్లైంట్ చేస్తూ డిమాండ్ చేశారు. డీఈవో ,ఎంఈఓ అధికారుల ఆదేశాలను కూడ లెక్కచేయకుండా వ్యవహరిస్తున్నారని తెలిపారు. భద్రాచలం ఏజెన్సీలో గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ, ప్రతి స్కూలు ముందు ఫీజుల వివరాలు నోటీస్ బోర్డ్‌లో పెట్టకుండ, పేద విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని, స్కూల్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థుల దగ్గర ఫీజులు కట్టించుకోవాలని, అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చారని దీనితో పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మిగిలిపోయిందని అన్నారు.. అధికారులను కూడ లెక్కచెయ్యనీ స్థాయికి కార్పొరేట్ విద్యాసంస్థలు చేరుకున్నాయని , శ్రీవిద్య, శ్రీ చైతన్య స్కూల్లో పనిచేస్తున్న టీచర్లకు కూడా అరకొర జీతాలు ఈస్తు ఉదయం నుంచి సాయంత్రం వరకు వెట్టి చాకిరి చేయిస్తున్నారని అలాగే అక్కడ పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్ కూడ అతి తక్కువ జీతం ఇస్తూ పని చేయించుకుంటున్నారని విద్యార్థి సంఘ నాయకులకు వారి బాధలు చెబుతూ ఆవేదన చెందేరన్నారు. తక్షణమే అధికారులు స్పందించి శ్రీ విద్యా, శ్రీ చైతన్య స్కూల్స్ లో పనిచేస్తున్న టీచర్లకు కనీస వేతనాలు చెల్లించే విధంగా, విద్యార్థుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేస్తున్న యజమానిపై చర్యలు తీసుకోవాలని వామపక్ష విద్యార్థి సంఘాలు భూపేందర్ .ఎస్ఎఫ్ఐ, శివప్రసాద్, పిడిఎస్‌యు నాయకులు శ్రీవిద్య డిమాండ్ చేశారు.

## కొర్ల పౌర్ణమి విశిష్టత

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్): మన హిందూ సంప్రదాయంలో పౌర్ణమికి ఎంతో విశేషమైన స్థానం ఉంది. పౌర్ణమి రోజు చేసే పూజలు అన్ని దేవతలకు చేసినట్టే అని నమ్మకం. మార్గశిర మాసంలో పౌర్ణమి ఘడియలు ఉన్నాయి. ప్రతి ఏడాది మార్గశిర పౌర్ణమి రోజు కోరల పౌర్ణమిని జరుపుకుంటారు.హిందూ పురాణాల ప్రకారం కార్తీక పౌర్ణమి నుండి మార్గశిర పౌర్ణమి వరకు యమధర్మ రాజు తన కోరలు తెరుచుకొని ఉంటాడు. దీంతో అనేక రకాల వ్యాధులు,అనారోగ్య సమస్యలు తొలగిపోతాయి. ఈ కోరల పున్నమి యమధర్మరాజుకు ఎంతో ప్రీతికరమైనది. ఈ రోజు యమధర్మరాజును పూజించడం వల్ల శాంతించి అనుగ్రహిస్తాడని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఇక కోరల పౌర్ణమి రోజున కుడుములు చేసి వాటిని కొరికి కుక్కలకు వేయడం కొన్ని ప్రాంతాలలో కనిపిస్తుంది. శునకం కాలభైరవుడి వాహనంగా చెప్పబడుతోంది కాబట్టి, ఇలా చేయడం వల్ల ఆ స్వామి అనుగ్రహం కూడా లభిస్తుందని అంటారు.

## బార్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం కు ఆహ్వానం



భద్రాచలం, సూర్య(మేజర్‌న్యూస్) – నేడు జరగనున్న భద్రాచలం బార్ అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశానికి న్యాయవాదులు తప్పనిసరిగా హాజరుకావాలని బారు అసోసియేషన్ అధ్యక్షులు మాజీ ప్రభుత్వ పబ్లిక్ పాసిక్యూటర్ కోట దేవదానం పిలుపునిచ్చారు. జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టులో బుధవారం జరగనున్న బార్ అసోసియేషన్ వార్షిక సర్వ సభ్య సమావేశంలో మార్చి 2024 న బార్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా బార్ అసోసియేషన్ కార్యవర్గం భవిష్యత్తు ప్రణాళిక పై తీసుకోబోయే పలు నిర్ణయాలు గురించి బార్ అసోసియేషన్ సమావేశం ఉంటుందని కావున అసోసియేషన్ సభ్యులు అందరు పాల్గొని న్యాయవాదుల సంక్షేమానికి, పురోభివృద్ధికి తగిన సలహాలు,సూచనలు అందించాలని ఆయన ఓ ప్రకటనలో వెల్లడించారు.

## శ్రీ కోదండ రామాలయంలో గోటి తలంబ్రాలు ప్రారంభం.



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) – మండలంలోని శ్రీ కోదండ రామాలయం లో భద్రాచల సీతారామచంద్ర మూర్తి స్వామి వారీ కల్యాణ మహోత్సవానికి గోటీ తలంబ్రాలు వోలవటం కార్యక్రమం మహిళా భక్తులు మంగళవారం ప్రారంభించినట్లు తెలిపారు. నేటి నుండి శ్రీరామనవమి కళ్యాణం వరకు గోటి తలంబ్రాలు వలవడం ప్రతిరోజు కొనసాగిస్తామని మహిళలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోల్యా తండా, టేకులపల్లి సర్పంచులు బోడ నిరోష, బోడ సరితతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా దత్త గురువు జయంతి.

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– శ్రీ కోదండ రామాలయం లో శ్రీ శ్రీ రామానుజ చార్యుల విగ్రహ ప్రతిష్ట జరిగి 48 వ రోజు మంగళవారం శ్రీ దత్త గురువు జయంతి సందర్భంగా అభిషేకం, హెూమ పూజ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ పూజ కార్యక్రమం లో కె. చెన్న కేశవరెడ్డి దంపతులు, సర్పంచ్ లు బోడ నిరోష మంగీలాల్ నాయక్,బోడ సరిత, భక్తులు బోడ జ్యోతి, గుడిపూడి సబిత, పోటు నాగమణి, పద్మ, గుగులోత్ రామ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి కార్మికులు, కార్మిక సంఘాలు సహకరించండి

**– ఇల్లందు సిఐ టి. కరుణాకర్**



ఇల్లందు,సూర్య (మేజర్‌న్యూస్) – నేడు ఇల్లందు డివిజన్లో జరగనున్న సింగరేణి కార్మికుల ఎన్నికలకు కార్మికులు, కార్మిక సంఘాలు సహకరించాలని ఇల్లందు సిఐ టి. కరుణాకర్ విలేకరులకు కోరారు. ఇల్లందులోని రెండు బూతుల ఏరియాలో బుధవారం 144 సెక్షన్ అమల్లో ఉన్నందున గుంపులు గుంపులుగా తిరగరాదని, ప్రశాంతంగా ఎన్నికలు జరగడానికి పోలీసులు రూపొందించిన ఉత్తర్వులను ఉల్లంఘించ వద్దని, దీనికి యూనియన్ నాయకులు సహకరించాలని కోరారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద 200 మీటర్ల దూరంలో కార్మికులు ఉండాలని ఆయన సూచించారు. ఎన్నికల నియమావళి ప్రకారం ప్రతి కార్మికుడు ఓటు వేసే ముందు సంస్థ జారీ చేసిన ఐడి కార్డును ఎన్నికల అధికారులకు చూపించాలని, ఓటరు సెల్ ఫోన్లు గాని, ఇతర ప్రింటింగ్ మెటీరియల్, వాకి టాకీలు బ్లూటూత్ లు తీసుకొని వెళ్ళవద్దని సీఐ సూచించారు.

## 'ప్రజాపాలన' ప్రశాంతంగా సాగేందుకు సహకరించాలి

**–సర్కిల్ ఇన్స్పెక్టర్ బి రాజగోపాల్**



చర్ల, సూర్యం(మేజర్‌న్యూస్)– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసే క్రమంలో భాగంగా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు మండలంలో ప్రజాపాలన పేరుతో నిర్వహించనున్న కార్యక్రమాలకు ఎటువంటి అవాంతరాలు కలిగించకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని చర్ల పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి రాజగోపాల్ సూచించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మండలంలోని వివిధ వర్గాల ప్రజలు ప్రభుత్వం అమలు చేయనున్న మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి చేయూత, వంటి పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు గ్రామపంచాయతీల వారీగా ఏర్పాటు చేసే కేంద్రాలలో నేరుగా వెళ్లి దరఖాస్తులను అందజేయాలని ఆయన సూచించారు. ప్రజాపాలన కార్యక్రమానికి ఆటంకాలు కలిగించడం గాని కార్యక్రమానికి వచ్చే వారికి ఇబ్బందులు కలిగించటం గాని, అధికారుల విధులకు ఆటంకం కలిగించడం వంటి ఘటనలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఈ విషయాన్ని గమనించి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన హెచ్చరించారు.

## పెండింగ్లో ఉన్న ఈ చలానాలు చెల్లించండి ..

**–ప్రభుత్వం రాయితీ కల్పించింది..**
**–సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ డి షాహిన..**

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – వాహనదారులు పెండింగ్లో ఉన్న ఈ చలానాలు సకాలంలో చెల్లిస్తే ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందని సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ డి షహీనా మంగళవారం ఒక ప్రకటన లో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఈ చలానా ఉన్న వాహనదారులకు ఒక శుభవార్త తెలిపిందని ,పెండింగ్ ఉన్న ఈ చలానాలు మంగళవారం నుండి జనవరి 10 వరకు చెల్లిస్తే రాయితీ కల్పించిందని. ద్విచక్ర వాహనాలు, ఆటోలకి 80 శాతం, టిఎస్ ఆర్టిసి బస్సులకు 90 శాతం, కార్లు, హెవీ వెహికల్స్ కి 60 శాతం రాయితీ ఉంటుందని, మీసేవ కేంద్రాలు, ఆన్లైన్ సేవల ద్వారా చలానాలు చెల్లించాలన్నారు. ఈ అవకాశాన్ని మండలపరిధిలోని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

